
# శోభనమస్తు

పి.వి.డి.ఎస్.ప్రకాష్

అడల్ట్స్ ఓన్లీ కథ!



''ఫ్రెండ్! మొదటిరాత్రి శుభాకాంక్షలు. ఇకపై ప్రతి రాత్రి వసంత రాత్రి కావాలని ఆకాంక్ష. బెస్టాఫ్ లక్'' సినీఫక్కీలో చక్రధర్ చెబుతుంటే మిత్రబృందం చప్పట్లు చరుస్తూ అతడి మాటలకు మద్దతు ప్రకటించింది.

చుట్టూ చేరిన స్నేహితులు చేస్తున్న అల్లరిని ఎలా నిభాయించాలో అర్థం కాక అయోమయంగా, మొహమాటంగా నిల్చున్నాడు వంశీ. మొదటి రాత్రి ముచ్చట్లపై 'థీసిస్' సబ్మిట్ చేస్తున్న స్టూడెంట్స్‌లా మిత్రులు రెచ్చిపోతున్నారు.

ఇదే అదునుగా మరో మిత్రుడు సురేష్ శోభనరాత్రి ప్రాశస్త్యం గురించి అనర్గళంగా ఉపన్యసించ ఉపక్రమించాడు- 'వేర్వేరు ప్రాంతాల్లో పుట్టిపెరిగిన ఓ ఆడ- ఓ మగని పెళ్లి ఒకటి చేస్తుంది. ఈ ఏకాంతరాత్రి తనువులేకాదు, మనసులు పంచుకోవాలి' సురేష్ ప్రసంగానికి మరో మిత్రుడు అడ్డుతగులుతూ ''మన వంశీ విషయంలో ఇది పెద్ద విషయమే కాదు. తాను మెచ్చిన మరదలు శిల్పనే వివాహమాడాడు. చిన్నతనం నుంచీ ఒకే దగ్గర పెరిగిన వారిద్దరికీ ఒకరి రుచులు అభిరుచులు బాగానే తెలుసు'' అన్నాడు శ్రీకర్.

మళ్లీ గోల, అల్లరి. ఈ సందట్లో ఓ పేపర్ రాకెట్ వచ్చి పడిందక్కడికి. ఎవరికి వారే దాన్నందుకునేందుకు ప్రయత్నించి విఫలం కాగా వంశీ చేతికి చిక్కిందా పేపర్ రాకెట్. నిజానికి, అది వంశీని ఉద్దేశించి శిల్ప విసిరిందే.

''మళ్లీ ఇదేమిటి?'' అని రాసుంది ఆ పేపర్ రాకెట్‌పై. దూరంగా నిలుచున్న శిల్పవేపు చూశాడు వంశీ. మళ్లీ అదే ప్రశ్న వేస్తోంది మూకాభినయంతో ఆమె.

ఏం సమాధానం చెప్పాలో తోచక వంశీ తల తిప్పుకున్నాడు.

''ఎంత కొత్త పెళ్లికూతురైనా పరిచయమున్న పాత మరదలే కదా! అందుకే, అంత ఫాస్ట్. చూస్తుంటే మన వంశీయే వెనుకబడ్డట్లున్నాడు. చూశారా, పేపర్ రాకెట్‌తో ప్రేమాయణం నడుపుతోంది'' అంటూ అల్లరి చేస్తున్నారు మిత్రులు.

''ఛీ, పొండిరా! మీకెప్పుడూ అదే ధ్యాస'' అంటూ అక్కడ్నుంచి లేచాడు వంశీ. మిత్రులంతా ఒక్కొక్కరే సెలవు పుచ్చుకున్నారు.

తొలిరాత్రికి వేదికగా గదిని అలంకరించడంలో నిమగ్నమయ్యారు ముత్తయిదువలు. వంశపారంపర్యంగా శోభన జంట కోసం వినియోగిస్తున్న పట్టెమంచాన్ని మల్లెలమాలలతో అలంకరిస్తున్నారు. అది చూసే శిల్ప పేపర్ రాకెట్ సందేశం పంపింది- ''మళ్లీ ఇదేమిటి?'' అంటూ.

దానికే శిల్ప తొందరపడుతోందనుకున్నారు మిత్రులు. వారందరి దృష్టిలో కొత్తజంటకు ఇది

'తొలిరేయే'. కానీ తమకు...

భారంగా నిట్టూర్చాడు వంశీ.

ఇంతలో చటుక్కున అక్కడికి వచ్చింది శిల్ప-

''ఏమిటని అడుగుతుంటే సమాధానం చెప్పవేం?'' విసురుగా అడిగింది.

''శిల్పా!'' నెమ్మదిగా అన్నాడు వంశీ.

''ఇప్పటికీ చెబుతున్నాను. నీకిచ్చిన మాట ప్రకారమే నడుచుకుంటాను. మీ నాన్న సంతృప్తికోసం, మా అమ్మ సంతోషం కోసమే తొలిరేయి ఏర్పాట్లు. ఒకే గదిలో ఉన్నా ఇద్దరం విడివిడిగానే. నీ అంతట నీవు 'సరే' అనేదాకా నిన్నసలు ముట్టుకోనే ముట్టుకోను'' స్పష్టంగా చెప్పాడు వంశీ.

మారు మాట్లాడకుండా శిల్ప అక్కడ్నుంచి కదిలిపోయింది.

★ ★ ★

'శిల్ప ఎందుకిలా మారింది?' అర్థంకాని ప్రశ్న. రోజుల తరబడి ఆలోచించి సమాధానం లభించక 'శేషప్రశ్న'గానే వదిలేసాడు వంశీ. శిల్ప సడెన్‌గానే మారిపోయింది. మూడు నెలల ముందు వరకూ ముచ్చటగా తనతో చెట్టాపట్టాలేసుకుని తిరిగిన శిల్ప చటుక్కున మాట మార్చింది. పెళ్లి వద్దని పంతం పట్టింది. ముహూర్తాలు చూడొద్దని తండ్రిపై వత్తిడి తెచ్చింది.



నిజానికి 'పెళ్లి' అనే తంతు జరగలేదు కానీ ఇటు కుటుంబాల బంధువర్గంలో 'వంశీ-శిల్ప' దంపతులే. వారి ఏకాంతానికి భంగం కలగని రీతిలో అందరూ వ్యవహరించేవారు. అలాగని ఆ 'ఏకాంతాన్ని' దుర్వినియోగపరచుకోలేదు ఆ జంట. ఒకసారి, ఒకే ఒక్కసారి కాబోలు 'వంశీ' కాస్త చొరవ తీసుకోబోయాడు. ఆమెని హృదయానికి గట్టిగా హత్తుకుని నాలుగు పెదవులతో ఏకతాళం పలికించబోయాడు. అంతే! దూరంగా నెట్టేసింది శిల్ప. ఆ తర్వాత నెమ్మదిగా అనునయిస్తూ చెప్పింది-

''బావా! మన పెద్దలు ఇచ్చిన స్వేచ్ఛని ఆసరాగా తీసుకుని ఇలా దగ్గరవడం సబబుకాదు. నాకూ ఉంది ఇప్పటికిప్పుడు నన్ను నీకిచ్చేసుకోవాలని. అయినా, మన చదువులు అడ్డంకిగా నిలిచాయి. ఇంకో మూడు నెలలు ఓపికపడితే పరీక్షలు అయిపోతాయి. ఎంచక్కా వేసవి సెలవుల్లోనే మన వివాహం.''

''నిజమే అనుకో! అయినా, కాబోయే భార్యాభర్తలం కదా! పెళ్లికి ముందు కాస్త తొందరపడితే తప్పేమిటో'' అడిగాడు అమాయకంగా.

''పెళ్ళి తర్వాత శోభనం జరిగితేనే- తేనె విందు. ఇప్పుడైతే కక్కుర్తి. ఏ అడ్డంకి లేకున్నా, అందరూ అంగీకరించినా ఇది దొంగచాటు వ్యవహారమే కదా! ఈ దొంగ ముద్దు నాకొద్దు. ఎంచక్కగా అందరూ కలసి అలంకరించిన శోభనం గదిలోనే నన్ను నేను నీకు సమర్పిస్తాను''

అదంతా గుర్తొచ్చింది వంశీకి.

★ ★ ★

అలాంటి శిల్ప అసలు పెళ్ళే వద్దంటోందని తెలిసి వంశీ షాక్ అయ్యాడు. విషయం స్వయంగా తానే తెలుసుకోవాలని మామయ్య ఇంటికి వచ్చాడు వంశీ.

''మన పెళ్ళికి ఎపుడు ముహూర్తం?''

''పెళ్లా?'' నవ్వేసింది శిల్ప. ''బావా! ఒక్కటి చెప్పు. పెళ్లి కాకుండా స్నేహితులుగా ఉండిపోలేమా? పెళ్లయితేనే నన్ను ప్రేమిస్తావా?''

''అదేం ప్రశ్న! చిన్నతనం నుంచీ అనుకుంటున్నదే కదా, 'నువ్వూ-నేనూ' మొగుడూ పెళ్లాలమని'' కాస్త కటువుగానే అన్నాడు వంశీ.

## అమీషా ధీమా

అమీషా పటేల్‌ని ఈమధ్య మీరు నటించిన 'యే జిందగీ కా సఫర్' ఫ్లాప్ అయింది కదా అని అడిగితే- నేను నటించిన 'గదర్' ఆమధ్య హిట్ అయింది కదా, మరి ఇప్పుడు ఓ సినిమా ఫ్లాపైతే తప్పేంటి? అంటూ ప్రశ్నించింది.

అంతేకాదు, అమీషా తను నటించిన కొత్త చిత్రాల్లో చాలావరకు హిట్ అవుతాయంటుంది. ముఖ్యంగా 'ఆప్ ముఝే అచ్ఛే లగ్నే లగే' సినిమా చూస్తే గనక అందరికీ నేను ఆ సినిమా టైటిల్‌లాగానే 'నచ్చి తీరతాను' అంటూ ధీమా వ్యక్తం చేస్తోంది.

-శ్వేత

''నాకు భయమేస్తోంది బావా, పెళ్లంటే!'' శిల్ప అన్న ఆ మాటలకు పడిపడి నవ్వాడు వంశీ.

''పెళ్లంటే... భయమా'' ఎంత ఆపుకుందామనుకున్నా తెరలు తెరలుగా వస్తోందా నవ్వు వంశీకి. అలా కొంతసేపటి తర్వాత, నవ్వు ఆగాక అన్నాడు వంశీ- ''పిచ్చిశిల్పా! పెళ్లి జీవితానికో నిండుదనం. 'నీకోసం నేను, నాకోసం నీవు' అనే భావనలో ఎంత సంతృప్తి ఉందో తెలుసా! తాళిపడిన క్షణం నుంచి 'నువ్వు నాదానివి' అన్న ఫీలింగ్ చాలు జీవితాన్ని నూరేళ్లు వెలిగించడానికి'' చెబుతున్నాడు వంశీ.

''అది కాదు బావా! పెళ్లి కాకుంటే నాకోసం నువ్వుండవా? నాకు బాధ కలిగితే నీ కళ్లు ఏడ్వవా?'' అడుగుతోందామె.

''చూడు శిల్పా! నువ్వంటే నాకెంతో ఇష్టం. అలాగని పెళ్లికాని ఇష్టం అరిష్టం. నువ్వు నా జీవితంలోకి రావాలి. నా కష్టంలోనూ, సుఖంలోనూ నేను తోడుంటాను''

నిట్టూర్చింది శిల్ప.

''ఇదివరకు పెళ్లంటే ఈస్ట్‌మన్ కలర్ కల. పచ్చికబయళ్లు. వెచ్చని కౌగిళ్లు. వెన్నెల వసంతాలు. ప్రేమగీతాల పారిజాతాల పరిమళాలు. ఎంతో హృద్యంగా ఉండేది ఆ భావన.

కానీ, ఈమధ్యనే తెలిసింది పెళ్లంటే ఉన్న ఇబ్బంది'' మనసులోనే మౌనంగా అనుకుంది శిల్ప.

''నేనంటే ఇష్టం లేదా?''

''నీకోసం చచ్చిపోతాను''

''మరి''

''పెళ్లంటేనే భయం''

''ఎందుకు?''

''పెళ్లయితే నువ్వు తాకుతావు. కౌగిలిస్తావు. ముద్దుపెట్టుకుంటావ్. దగ్గరికి తీస్తావు. ఇంకా ఏదేదో చేస్తావు. అది నాకిష్టం లేదు.''

ఆశ్చర్యపోయాడు వంశీ ఆ సమాధానానికి. అంతకు ముందు ఒకసారి దగ్గరగా తీసుకోబోతే 'పెళ్లి' పేరుతో వాయిదా వేసింది. ఇప్పుడు ఇలా వితండ వాదానికి దిగుతోంది.

''నిజమే శిల్పా! పెళ్లంటే అవన్నీ ఉంటాయి కదా!'' అన్నాడతడు.

''అవేమీ లేకుండా ఉండలేమా? అందుకే పెళ్లి వద్దంటున్నాను. నిజమైన ప్రేమకు పరాకాష్ట సెక్సేనా? శారీరకంగా కలవడమేనా పతాక సన్నివేశం? నన్ను ప్రేమించు. నాకోసం జీవించు. అంతేకానీ పెళ్లిపేరుతో నన్ను..'' ఇంకేం చెప్పలేదు శిల్ప. కాటుక దిద్దిన కళ్లలో ఒక్కసారిగా కావేరి ఉబికింది. ఏడుస్తోంది. ఓదార్చలేదు వంశీ. మౌనంగా అక్కడ్నుంచీ నిష్క్రమించాడు.

★ ★ ★

'అందంగా, నాజూకుగా సన్నజాజి పూవులా సొగసు సోయగాలతో అలరారే నా ముద్దుగుమ్మ శిల్పకి ఏమైంది?' మథన పడుతున్నాడు వంశీ. మరోసారి కలిశాడు వంశీ, శిల్పని. సాదరంగా ఆహ్వానించిందామె.

చదువుతున్న కృష్ణశాస్త్రి 'ఊర్వశి' గురించి ముచ్చటించడం ప్రారంభించింది.

''నా జీవితంలోకి నీవు రాకుంటే ఉగాదులు, ఉషస్సులు లేనే లేవు శిల్పా'' కృష్ణశాస్త్రి కవిత్వంలాగ అన్నాడు వంశీ.

కనెప్పలు టపటపలాడిస్తూ ఆశ్చర్యంగా చూసింది శిల్ప.

''అవును శిల్పా! అమ్మ తొందరపెడుతోంది నా పెళ్లికి. మనిద్దరం కలిసి ఉండేందుకు చక్కని పరిష్కారం దొరికింది.''

''చెప్పు వంశీ''


''నీ మెడలో తాళికడతాను. అర్ధాంగిగా ఇంటికి ఆహ్వానిస్తాను. నీకు ఇష్టం లేనిదే నీ ఒంటి మీద చేయి వేయను. సరేనా!''

''అంటే..!''

''దంపతులమైనా ఇలాగే స్నేహితులుగా ఉందాం''

సూచన నచ్చింది శిల్పకి.

వెంటనే పెళ్లి బాజాలు మోగాయి ఆ ఇంట్లో.





# కేశవర్ధిని...

## పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం

పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె
అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన
శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.
కొద్ది చుక్కల కేశవర్ధినిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో
కలిపి శిరోజాలకి రోజూ రెండు సార్లు బాగా రాస్తే అవి
ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా నిగనిగ
లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.
ఈ రోజే కేశవర్ధిని కొనండి.
ఆరు నెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.






**కేశవర్ధిని**

తలనూనె

కేశవర్ధిని ప్రొడక్ట్స్, చెన్నై-600 087

S K ADS - 0866-579097

★ ★ ★

విద్యుద్దీపాల కాంతిలో కళకళలాడుతోంది గృహ ప్రాంగణం. జరుగబోయే తంతుని అత్యంత శ్రద్ధతో నడిపిస్తున్నాడు పురోహితుడు.

గంట తర్వాత-

అందంగా అలంకరించిన ఆ గదిలో వంశీ, శిల్పకోసం ఎదురుచూస్తూ... స్నేహితురాళ్ల పరాచికాలు, హాస్యాలతో, ముత్తయిదువుల ఛలోక్తులతో ఘల్లు ఘల్లున కాలి అందెలు మోగంగా - అడుగుపెట్టింది శిల్ప.

తెల్లచీర, చేతిలో పాలగ్లాసు, జడలో మల్లెలు... భువనైక మోహనంగా ఉందామె.

చిన్ననాటి స్నేహితురాలు, నిన్నటి ప్రేయసి, నేటి శ్రీమతి- శిల్ప.

నెమ్మదిగా నడిచి వచ్చిన వంశీ ఆమెని చేతుల్లో పొదుముకుని మంచం దగ్గరకు తీసుకొచ్చాడు.


''మొదట చేయి వేస్తారు. ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా ఆక్రమిస్తారు. అందుకే ఈ ఏర్పాట్లు వద్దన్నది'' శిల్ప అంది.

''షరతు గుర్తుంది శిల్పా! మామూలుగానే మాట్లాడుకుందాం. సరేనా''

## ఫలించిన స్టేట్‌మెంట్

**బాలీవుడ్ భామలు స్టార్‌డమ్ కోసం ఎంత తపన పడతారో అంత్రామాలిని చూస్తే అర్థమవుతుంది. పాత్రపరంగా వంటి మీద నూలు పోగు కూడా లేకుండా నటించడానికి తాను సిద్ధమేనని ఆమధ్య ఓ స్టేట్‌మెంట్ పడెయ్యడంతో రామ్‌గోపాల్‌వర్మ 'కంపెనీ', 'రోడ్' చిత్రాల్లో నటించే అవకాశం చేజిక్కించుకుంది.**

-శ్వేత



అంటూ ఆమెని మాటల్లోకి దింపాడు వంశీ.

గతంలో ఎన్నోసార్లు కలిసి ముచ్చటించుకున్నా ఈ సమావేశం ప్రత్యేకంగా ఉంది ఇద్దరికీ.

అంతలోనే సడన్‌గా అడిగాడు వంశీ- ''అసలు అదంటే ఎందుకు ఇష్టం లేదు?''

''ఏది?''

''అదే..! నువ్వూ నేనూ దగ్గరగా, ఇంకా ఇంకా దగ్గరగా...'' కవ్విస్తూ అడిగాడు.

''భయమెందుకో చెప్పాలి మరి!''

''భయమా?'' ఒక్కసారి ఆమె ముఖం మ్లానమైంది.

''నీకు తెలుసా వంశీ! నా ఫ్రెండ్ సునీత గురించి''

తెలియదన్నట్లు తల అడ్డంగా ఊపాడు వంశీ.

శిల్ప చెబుతోంది- ''సునీతకు రెండేళ్ల కిందట పెళ్లయింది. మూడు నెలల కింద ప్రసవానికి పుట్టింటికి వచ్చింది. అపుడు నేనూ వెళ్లాను ఆస్పత్రికి.''

వంశీకి అయోమయంగా ఉంది. పెళ్లయిన కొత్తజంట తొలిరాత్రి మాట్లాడుకునే మాటల్లా లేవు. అయినా, శిల్పకోసం వింటున్నాడతడు.

''స్త్రీకి ప్రసవం మరో జన్మ అంటారే! పురిటి నొప్పులు పడుతూనే కొత్త సృష్టి చేస్తుంది. నవతరాన్ని స్వాగతిస్తుంది. అలాంటి స్త్రీని... '' శిల్ప కళ్లలో నీళ్లు.

ఆమె గొంతు గాద్గదికమైంది.

చెబుతోంది నెమ్మదిగా- ''అక్కడో నర్సు. అదో రాక్షసి. నొప్పులు పడుతున్న నా ఫ్రెండ్ సునీతని ఎంత శాడిస్ట్‌గా అపహాస్యం చేసిందో తెలుసా? మొగుడ్ని బాగా సుఖపెట్టావు కదా! అంతకంత ఇపుడు కష్టపడు.. అంటూ నానా మాటలు అంది. చాలా అసహ్యంగా, తిట్టిపోసింది.''

''అయితే...'' వంశీ.

''అయితే ఏమిటీ? పెళ్లయితే శోభనం తప్పదు. శోభనమైతే తల్లవక తప్పదు. తల్లయితే ఆ పురిటి నొప్పులు, నర్సుల ఈటెల్లాంటి మాటలు... హెల్! ఆ నరకం నాకొద్దు''

శిల్పని అప్పుడే కొత్తగా చూస్తున్నట్లు చూశాడు వంశీ. చిన్నప్పట్నుంచీ చూస్తున్నా ఎప్పటికప్పుడు కొత్తగానే ఉంటోందామె. పరికిణీ జాకెట్లోంచి వోణీ చీరల్లోకి మారుతున్నప్పుడు పయ్యెదపాటు అందాలతో సరికొత్తగా!

''శిల్పా..!''

''ఊ''

వంశీ చెబుతున్నాడు సృష్టి రహస్యాన్ని. ఓ సైకియాట్రిస్ట్ అవతారం ఎత్తి మరీ బోధిస్తున్నాడు 'ప్రకృతి-పురుషుల' అనుబంధాన్ని. ప్రమాదాలు సంభవిస్తున్నాయని రోడ్డుమీద ప్రయాణించడం ఆపేస్తామా? ఎక్కడో, ఎవరో శాడిస్టిక్‌గా ఏదో అన్నారని శోభనాలను వెలివేస్తామా?

అతడు ఎంతో ఓర్పుగా, నేర్పుగా విషయాలు విడమర్చి చెబుతున్నాడు. ఆమె శ్రద్ధాసక్తులతో వింటోంది.

ఇంతలో తొలికోడి కూసింది. అయినా, వంశీ చెప్పిన మాటలే ఆమె చెవుల్లో గింగుర్లు తిరుగుతున్నాయి. శిల్పకి ఒక్కొక్కటే అర్థమవుతూ వచ్చింది. అందుకే, సుప్రభాతం నుంచి ఒకటే ఎదురుచూపు. సంధ్యారుణ కాంతి పట్టే చంద్రహారతి కోసమే ఆమె నిరీక్షణ. మసక చీకట్లో 'మధ్యమావతి' వినాలనే తపన.

కొసమెరుపు:- ఆ రాత్రి అర్ధనారీశ్వర తత్వం బోధపడింది వంశీకి. రెండు సగాలొకటైన రసజగం తెలిసొచ్చింది.

వేడి ఊపిరులు వేణువులూదుతుంటే లోకాన్ని మరచిపోయారు ఆ దంపతులు.

అదో రాసలీల. ఓ మధుకేళి. అంతే!

☆